మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ

ప్రజాశక్తి-పిఠాపురం

మానవ జీవన మనుగడ సుఖమయం కావాలంటే ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటి పట్టణాన్ని నందన వనంగా తీర్చిదిద్దాలని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో గురువారం ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'నా మొక్క నా శ్వాస కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటి మేక్ పిఠాపురం గ్రీన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి కె.శ్రీహరి మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోగలమని, ఈ మహత్తర కార్యక్రమానికి ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ బాగం పంచుకొనుట ఆనందదాయకం అన్నారు.

నీళ్లలో కలుస్తున్న ఊళ్లు

- సముద్రపు కోతతో కనుమరుగవుతున్న వైనం
- ఉప్పాడ తీరంలో మత్స్యకార గ్రామాలకు తప్పని వెతలు

ఉప్పాడ తీరం... జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో ఇదొకటి. ప్రతి రోజూ వందలాది మంది ఉప్పాడ సముద్ర తీరానికి వస్తుంటారు. సాగర అందాలను ఆరాధిస్తూ గడుపుతారు. సంద్రానిన చూసి మురిసిపోతారు.. కాని ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు మాత్రం సముద్రాన్ని చూస్తేనే వొణికిపోయే పరిస్థితి దాపురించింది. చిన్న చినుకు వచ్చినా బెంబేలెత్తుతున్నారు. ఆకాశంలో మబ్బులు వస్తే భయంతో భీతిల్లే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాల విధానాలు, పాలకుల నిర్లక్ష్య కారణంగా సముద్రం ముందుకు చొచ్చుకొస్తూ వీరి ఊళ్లను మింగేయడమే దీనికి కారణం. తాజాగా మాయాపట్నం ఘటనే దీనికి కారణం.



మాయాపట్నం గ్రామంలోకి చొచ్చుకొస్తున్న సముద్రం, శిథిలమైన గృహాలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

అలల తాకిడికి ఉప్పాడలో నిర్మించిన జియో ట్యూబ్ సముద్ర గర్భంలో కలిసిపోవడంతో మత్స్యకార గహాలు కోతకు గురవుతున్నాయి. రూ.14 కోట్లతో నిర్మించిన జియో ట్యూబ్ నిర్వహణ లేకపోవడంతో సముద్రపు అలల తాకిడికి ధ్వంసమైందని మత్స్యకారులు చెబుతున్నారు. 2008లో అప్పటి కాంగ్రెస్ సర్కారు హయాంలో జియో ట్యూబ్ నిర్మాణాన్ని చేపట్టారు. అమీనాబాద్ సమీపం నుంచి ఉప్పాడ శివారు వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర జియో ట్యూబ్‌ను నిర్మించారు. దీంతో ఉప్పాడ గ్రామం సముద్రపు కోతకు గురికాకుండా నిలిచింది. జియో ట్యూబ్ నిర్వహణను అధికార యంత్రాంగం గాలికి వదిలేయడంతో కాలక్రమేణా జియో ట్యూబ్ ధ్వంసమైంది. దీంతో అలల తాకిడికి మత్స్యకార గృహాలు సముద్ర గర్భంలో కలిసిపోతున్నాయి. విపత్తులు సంభవించినప్పుడు సముద్రం ఉగ్రరూపం దాల్చడంతో కొనపాపపేట, ఉప్పాడ, మాయాపట్నం, సూరాడపేటలో వందలాది గహాలు సముద్రంలో కలిసిపోవడం పరిపాటిగా మారింది. గృహాలే కాకుండా ఆలయాలు, ఆర్ అండ్ బి అతిథి గృహం సముద్రంలో ఇప్పటికే కలిసిపోయాయి. ఇప్పటి వరకూ 1,360 ఎకరాలు సముద్రంలో కలిసిపోయాయి. తుపాన్లు సంభవించినప్పుడు తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు ఏ సమయాన్ని ఏం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. తుపాను సమయంలో అధికారులు, రాజకీయ నాయకులు హడావిడి చేస్తూ తీర ప్రాంతాలను పర్యటిస్తూ త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని హామీలను గుప్పించడం అనేది కొనసాగుతూనే ఉంది..

తాజాగా మాయాపట్నం గ్రామం సముద్రకోత బారిన పడింది. రెండు రోజులుగా సముద్రం అల్లకల్లోలంగా మారింది. రాకాసి అలలు గ్రామంలోకి చొచ్చుకు వచ్చాయి. ఫలితంగా తీరప్రాంతంలో ఇళ్లు ధ్వంసం అయ్యాయి. గ్రామం లోనికి కూడా సముద్రపునీరు చొచ్చుకొచ్చింది. అధికారులు తాత్కాలికంగా చర్యలు చేపట్టారు. కాని గ్రామాన్ని మాత్రం ఇంకా భయం ఒణికిస్తూనే ఉంది. రెండు మూడు రోజుల్లో తుపాను హెచ్చరికలు వారిని కంటింపై కునుకు లేకుండా చేస్తున్నాయి

ధ్వంసం అవుతున్న బీచ్ రోడ్డు

ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డు అలల తాకిడికి ధ్వంసం అవుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రమైన కాకినాడకు చేరుకోవడానికి ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డు ఎంతో అనువుగా ఉంటుంది. విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు బీచ్ రోడ్డులోనే ప్రయాణం సాగిస్తూ ఉంటారు. ఉప్పాడ నుంచి నేమం సమీపం వరకు బీచ్ రోడ్డు ధ్వంసం కావడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతూ ప్రయాణం సాగిస్తున్నారు. అలల తాకిడిని నివారించేందుకు రక్షణగా రాళ్లు వేయడంతో సముద్రం ఉగ్రరూపం దాల్చినప్పుడు బీచ్ రోడ్డుపైకి రాళ్లు చేరుతున్నాయి. మరోపక్క భారీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది.

ప్రకటనలకే పరిమితమవుతున్న పవన్‌కళ్యాణ్

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోనే యు.కొత్తపల్లి మండలం ఉంది. ఎన్నికల సమయంలో తాను అధికారంలోకి వస్తే జియో ట్యూబ్‌ను నిర్మించి రక్షణ కల్పిస్తానని హామీలు గుప్పించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆయన డిప్యూటీ సిఎంగా ఉన్నారు. డిప్యూటీ సిఎం అయిన తరువాత కూడా ఆయన జియోట్యూబ్ కోసం ప్రస్తావించారు. కాని ఒక్క జియోట్యూబ్ నిర్మాణానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. తాజాగా మాయాపట్నం గ్రామంలో సముద్రం చొచ్చుకు వచ్చింది. ఈ సందర్భంగాను ఆయన స్పందించారు. జియోట్యూబ్, ఇతర రక్షణ చర్యలకు ప్రతిపాదనలు ఇవ్వాలని మరో మారు ప్రకటించారు. ఇప్పటికైనా ఈ ప్రకటనలు కార్యరూపం దాల్చుతాయే లేదో వేచి చూడాలి. జియోట్యూబ్ నిర్మాణానికి రూ.323 కోట్లు అవసరమవుతాయని ఈ మేరకు ప్రతిపాదనలను కేంద్రానికి పంపించామని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. తాజాగా మళ్లీ పవన్‌కళ్యాణ్ ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించడం విశేషం.

ఎవరూ కన్నెత్తి కూడా చూడట్లేదు

తీర గ్రామాలు నిత్యం సముద్ర కోతకు గురవుతున్నాయి. కొన్ని సంవత్సరాలుగా వందల ఇల్లు సంద్రంలో కలిసిపోయాయి. అయినా మా వైపు అధికారులు గానీ నాయకులు గానీ కన్నెత్తి చూడటం లేదు. సముద్రపు అలల నుంచి కోతకు గురికాకుండా చూడాలి. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఇచ్చిన హామీలు నెరవేర్చి కోత లేకుండా చూడాలి.

- మోస శాంతారావు, మాయాపట్నం

గట్టు(జియోట్యూబ్) నిర్మించాలి

కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో గట్టు(జియోట్యూబ్) ఉండేది. అప్పుడు సముద్ర కోత ఉండేది కాదు. కొంత కాలం బాగానే ఉంది. తరువాత దాన్ని పట్టించుకోవడం మానేశారు. దీంతో మళ్లీ కోత మొదలైంది. గతం కంటే ఇప్పుడు కోత మరింత ఎక్కువైంది. చూస్తుండగానే ఊళ్లకు ఊళ్లు ఖాళీ అవుతున్నాయి. అయినా ఎవరూ పట్టించుకోవట్లేదు.

- ఎర్రపిల్లి చిట్టెమ్మ, మాయాపట్నం

ఎక్కడ ఉండాలో కూడా తెలియట్లేదు

సముద్రం ఊళ్లోకి చొచ్చుకు వచ్చింది. మా ఇల్లు కూడా దెబ్బతింది. మాకు ఇంకో చోట ఇల్లు కూడా లేదు. అద్దె చెల్లించి ఇంకో ఇంట్లో ఉండే పరిస్థితి కూడా లేదు. పిల్లలతో ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి. రెండు రోజులు వానలోనే తడుస్తూ ఉన్నాం. మా పట్ల దయ ఉంచాలి. మాకు మరో చోట ఇల్లు అయినా కట్టి ఇవ్వాలి.

- కొర్రి సుభద్ర, మాయాపట్నం

కలెక్టర్‌ను కలిసిన అనంతరం మాట్లాడుతున్న ఐక్యవేదిక నాయకులు

బాధితురాలికి రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి-కాకినాడ

వ్యభిచార కూపంలోకి దింపిన యువతికి రక్షణ కల్పించాలని బాధితురాలతో కలిసి బుధవారం ఐక్యవేదిక నాయకులు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలిని కలిశారు. పెద్దాపురం పోలీస్‌లు ఈ విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని, తక్షణం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని కలెక్టర్‌ను కోరారు. వ్యభిచార కేంద్ర నిర్వాహకురాలు గొల్లవెల్లి భారతిని ఇప్పటి వరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ .రమణి, డిబిఎఫ్ జాతీయ నాయకులు టి.చెంగల్‌రావు మాట్లాడుతూ పోలీసులపై నమ్మకం లేదని ఇప్పటికే వారు విషయాన్ని పక్కదారి పట్టించారని అందువల్ల చొరవ తీసుకుని సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. బాధితురాలికి నష్టపరిహారం ఇచ్చి పునరావాసం కల్పించాలని, బాధితురాలికి సహకరించిన స్నేహితురాలికి ఇద్దరికీ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. జిల్లాలో అనేక వ్యభిచార గృహాలు నడుస్తున్నాయని వాటిపై విచారణ చేసి మూసివేయించాలని తెలిపారు. ఐద్వా జిల్లా నాయకులు కె.నాగజ్యోతి, పలు ప్రజా సంఘాల నాయకులు సిద్ధాంతుల కొండబాబు, ఏనుగుపల్లి కృష్ణ, పిల్లి భూలోకం, మోకన అన్నవరం పాల్గొన్నారు.

నారుమళ్లను చూపుతున్న రైతులు

నారుమళ్ల ముంపుతో రైతుల ఆందోళన

ప్రజాశక్తి- తాళ్లరేవు

కురుస్తున్న వర్షాలకు తాళ్లరేవులో ముత్యాలమ్మ గుడి ప్రాంతంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న నారుమళ్లు నీట మునిగాయి. ఊట కాలువలో పూడిక తీయకపోవడంతోకొన్నేళ్లుగా ప్రభుత్వం వాటి నిర్వహణ పట్టించుకోకపోవడం వల్ల కొద్దిపాటి వర్షానికే పంట పొలాలు నీట మునుగుతున్నాయని రైతులు వల్లు చిన్న, కాశా అబ్బులు, చీకట్ల చిన్న, చల్లా సంతోష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ, ఇరిగేషన్ శాఖ అధికారులు రెడ్డివారిపాలెం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ఉన్న ఊట కాలువలో పూడిక తొలగించాలని రైతులు కోరారు.

క్యూలైన్‌లో పాలు పంపిణీ చేస్తున్న ఎసి విజయలక్ష్మి

మరిడమ్మ జాతరలో యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి-పెద్దాపురం

మరిడమ్మ అమ్మవారి జాతరకు గురువారం వర్షాన్ని సైతం లెక్కచేయక అధిక సంఖ్యలో యాత్రికులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. క్యూలైన్‌లో గంటల తరబడి యాత్రికులు ఇబ్బందులు పడకుండా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూలైన్లలో కూడా యాత్రికులకు మంచినీరు, వృద్ధులకు, బాలలకు వేడి పాలు సరఫరా చేశారు.

హేమలత మృతికి సంతాపం

ప్రజాశక్తి-కాకినాడ

రిటైర్డ్ టీచర్ పందిరి హేమలత మృతికి యుటిఎఫ్ తీవ్ర సంతాపం తెలిపారు. హేమలత గురువారం కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో గుండెపోటుతో మరణించారు. హేమలత భౌతికకాయానికి యుటిఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కాకినాడ నగర శాఖ నాయకులు సిహెచ్‌వి.రమణ, సిబిఎస్ ఇమ్మాన్యుయేల్, వాడపర్తి శ్రీనివాస్, సిహెచ్.వరహాల బాబు, మీసాల వెంకటేశ్వరరావు, చాట్ల ఆశీర్వాదం, పి.శైలస్ పాల్, ఎంవి.రత్నం, బివి.రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్'నిజం'

అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు

ప్రజాశక్తి - సామర్లకోట, గండేపల్లి

అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఇస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్‌పి డి.శ్రీహరి రాజు హెచ్చరించారు. సామర్లకోట పోలీస్ స్టేషన్ పట్టణ పరిధిలో 15 లాడ్జిలకు చెందిన యజమానులు, నిర్వాహకులతో డిఎస్‌పి గురువారం సమావేశమయ్యారు. పట్టణంలో బస్టాండ్, రైల్వే స్టేషన్లు ఒకేచోట ఉన్నందున అనేకమంది రాకపోకలు సాగిస్తారన్నారు. రూములకోసం వచ్చే ప్రతివారి వద్దనుంచి వారి వివరాలను వాస్తవికంగా సేకరించిన తరువాతే రూములు కేటాయించాలన్నారు. ఆదాయం కోసం ఆశించి అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఏ సమయంలో నైనా ఆకస్మికంగా తనిఖీలు జరుపనున్నందున యజమానులు అప్రమత్తంగా ఉండాలని, రికార్డులు ఖచ్చితంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ డిఎస్‌పి జీవన, సిఐ కృష్ణ భగవాన్ ఎస్ఐ రమేష్, సిబ్బంది, అందరు లాడ్జిల యజమానులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

గండేపల్లి జాతీయ రహదారిపై హోటల్స్ వద్ద ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ హెచ్చరించారు. జాతీయ రహదారిపై హోటల్స్, దాబాల్లో ఎస్ఐలు శివనాగు, చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి ఆయన తనిఖీలు నిర్వహించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు.

ఆర్మీ ర్యాలీ, మహిళల హాకీ టోర్నమెంట్‌కు విరాళం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడలో వచ్చే నెలలో జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, మహిళల హాకీ టోర్నమెంట్ నిర్వాహణకు ఎపి రెవెన్యూ సర్వీసు అసోసియేషన్, ఎపి జాయింట్ యాక్షన్ కమిటీ కాకినాడ జిల్లా రూ.1.10,116 లక్షల విరాళం అందజేసింది. ఈ మేరకు గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో ఎపిఆర్ఎస్ఎ జిల్లా ప్రెసిడెంట్ పి.త్రినాథరావు, సెక్రటరీ వి.జితేంద్ర, కలెక్టరేట్ ఎఒ ఎస్.రామ్మోహన్ తదితరులు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికు చెక్కును అందజేశారు. వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

నారుమడిని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి ప్రశాంతి

వరి వంగడం-1443తో మేలు

ప్రజాశక్తి -తాళ్లరేవు

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 1443 వరి వంగడం ద్వారా రైతాంగానికి మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ప్రశాంతి అన్నారు. పోలేకుర్రు, జార్జిపేట సరిహద్దుల్లో రైతు జక్కల మోహన్ కుమార్ వేసిన నారుమడిని ఆమె పరిశీలించారు. రైతాంగానికి ఈ వరి వంగడంపై అవగాహన కలిగించారు. స్వర్ణ ఇతర రకాల నుంచి తయారు చేసిన ఈ వరి వంగడం 140 నుంచి 145 రోజుల్లో పంటకు వస్తుందని అన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించ వచ్చన్నారు. ఈ వరి వంగడం నీటి ముంపునకు తట్టుకుంటుందని, ఈదురు గాలులకు త్వరగా ఒరగదని, సౌడు భూముల్లో సైతం ఈ వరి వంగడం పండించవచ్చని తెలిపారు. మండలానికి రెండు కిట్లు అందించినట్లు తెలిపారు. ప్రయోగాత్మకంగా ఈ వరి వంగడం పండిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా వెంకట రమణయ్య జయంతి

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం అయ్యంకి వెంకట రమణయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌సిహెచ్.వెంకటరావు పాల్గొని అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ గ్రంథాలయోద్యమకారుడు వెంకట రమణయ్య పత్రికా సంపాదకులు, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులన్నారు. గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి చేసి, గ్రంథాలయ పితామహునిగా పేరుగాంచారన్నారు. ప్రజల్లో చైతన్యం నింపాలంటే సమాజానికి సంబంధించిన సమగ్ర సమాచారం వారికి తెలియాలని, ఆ సమాచారం వారికి చేరవేయాలంటే పత్రికలు, గ్రంథాలయాలే సులభమైన మార్గమని ఆలోచించిన గొప్ప వ్యక్తి అయ్యంకి వెంకట రమణయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రయావలయ ఉప గ్రంథాలయ అధికారి ఇన్‌ఛార్జి కె.కిషోర్, కార్యాలయ సిబ్బంది ఎం.శ్రావ్య, టి.సాయి వెంకట్రావు, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది ఎస్.రాజు, ఫణీంద్రకుమార్, జి.దుర్గా ప్రసాద్, నాగేంద్రకుమార్, వి.అరుణ పాల్గొన్నారు.

వెంకటరమణయ్యకు వేసి నివాళులు అర్పిస్తున్న ప్రతినిధులు

క్లాప్ డ్రైవర్లకు పిఎఫ్ బకాయిలు జమ చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

మున్సిపాలిటీలో క్లాప్ వాహన డ్రైవర్స్‌కు కాంట్రాక్టు సంస్థ స్వయంభూ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ చెల్లించాల్సిన పిఎఫ్ బకాయిలు రూ.50 లక్షలు తక్షణమే కార్మికుల పిఎఫ్ ఖాతాలకు జమ చేయించాలని కెఎంసి క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ డిమాండ్ చేసింఇ. గురువారం సుందరయ్య భవన్‌లో యూనియన్ అధ్యక్షుడు ఇస్మాయిల్ అధ్యక్షతన క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ కమిటీ సమావేశంలో సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడారు. 2024 జనవరి నుండి పిఎఫ్, ఇఎస్ఐ కార్మికుల జీతాల నుంచి మినహాయిస్తున్నారని, 18 నెలలుగా రూ.50 లక్షలు కార్మికుల ఖాతాలకు జమ చేయలేదని తెలిపారు. దీనివల్ల డ్రైవర్స్ చాలా నష్టపోతారన్నారు. కాంట్రాక్టు సంస్థను అడిగితే ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన బిల్లులు రావడం లేదని చెబుతున్నారని పేర్కొన్నారు. జీతాలు చెల్లిస్తున్న కాంట్రాక్టు సంస్థ పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికే నగర పాలక సంస్థ అధికారులకు విన్నవించామన్నారు. అధికారులు జోక్యం చేసుకుని కార్మికుల జీతాల నుండి మినహాయించిన పిఎఫ్, ఇఎస్ఐ సొమ్ముకు చట్ట ప్రకారం యజమాని వాటా కూడా కలిపి జమ చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఇస్మాయిల్, శివ, శ్రీను, ఎం.శివశంకర్, రాము, కుమార్, గంగాధర్, సూరిబాబు, శ్రీనివాస్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రకృతి వ్యవసాయంపై సిబ్బందికి శిక్షణ

వ్యవసాయ శాఖ అధ్వర్యాన జిల్లావ్యాప్తంగా సిబ్బందికి బుధవారం ప్రకతి వ్యవసాయంపై శిక్షణ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయంలో వివిధ రకాల సూత్రాలు, వివిధ రకాల కషాయాలపై అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

సామర్లకోట వ్యవసాయ విత్తన ఉత్పత్తి పరిశోధన కేంద్రంలో మూడు రోజులపాటు జరిగే శిక్షణా తరగతులను జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్ కుమార్ ప్రారంభించారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎలియాజర్, కె.దుర్గా లక్ష్మి, వంగపండు మురళీధర్, చీకట్ల సత్యనారాయణ, ఎన్.సత్యప్రసాద్ పాల్గొన్నారు.

పెద్దాపురం ఎడిఎ దైవ కుమార్ అధ్యక్షతన నిర్వహించే శిక్షణా కార్యక్రమాలను జిల్లా వ్యవసాయాధికారి ఎన్.విజయ్ కుమార్ ప్రారంభించారు. ఎఒలు కె.సంజయ్ కుమార్, నాగం సుధ, ఎఇఒలు ఎన్‌వి.ప్రసాద్, స్రవంతి, సురేష్, నాయుడు, మాస్టర్ ట్రైనర్ రామరాజు, శేషు, పాల్గొన్నారు.

కరప నడకుదురు సచివాలయం-1లో ఎడిఎ కె.బాబూరావు ఆధ్వర్యాన నిర్వహించిన శిక్షణా శిబిరంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్ కుమార్ మాట్లాడారు. కరప, కాజులూరు, తాళ్ళరేవు మండలాల వ్యవసాయ అధికారులు అశోక్, సత్య, ప్రశాంతి, నోవా, శ్రీరాములు, ప్రశాంత్, శ్రీనివాస్, గౌతమి పాల్గొన్నారు.

జగ్గంపేట సహాయ సంచాలకులు జి.శ్రీనివాస్ స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రం వద్ద శిక్షణలో మాట్లాడారు. జగ్గంపేట, గండేపల్లి వ్యవసాయ అధికారులు ఎస్.నరసింహం, రెడ్ల. శ్రీరామ్, శ్రీవల్లి, చంద్రమౌళి, వసంత, గణేష్, భాస్కరరావు, రమణి పాల్గొన్నారు.

రౌతులపూడి ఎడిఎ పద్మశ్రీ శంఖవరం, రౌతులపూడి, కోటనందూరు రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి శిక్షణ నిర్వహించారు.

ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి శిక్షణా తరగతులను ప్రారంభించారు. అధికారులు కె.దివ్యశ్రీ, అమృత, మజ్జి నాగేశ్వరరావు, వర్మ, చిన్నబాబు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక సాంబమూర్తి నగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన ఒక విద్యార్థి తల్లి కుర్చీలను బహూకరించారు. ఇటీవల జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ రోజున స్థానిక సాంబమూర్తి నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు పాఠశాలలో ఉపాధ్యాయులకు సరైన కుర్చీలు లేకపోవడం గమనించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అదే పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న ధనుష్ వర్మ మాతమూర్తి విద్య గురువారం 8 కుర్చీలను హెచ్‌ఎం లక్ష్మికి అందజేశారు.

చిరు వ్యాపారులు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి -పెద్దాపురం

పెద్దాపురం పట్టణ పరిధిలో సెంటర్ పార్కింగ్ ప్రదేశాలలో చిరు వ్యాపారాలు చేసుకునేవారు నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించినట్టు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి నియమనిబంధనలు తెలియజేశామన్నారు. సెంటర్ పార్కింగ్ ప్రదేశాలలో కూడా చిరువ్యాపారులకు విశాలంగా ఉన్న రహదారుల వద్ద స్థల కేటాయింపు చేస్తామన్నారు. అప్పటివరకు ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని ఆదేశించామన్నారు.

యాత్రికులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన యాత్రికులకు గురువారం ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వితరణ జరిపారు. మరిడమ్మ దేవస్థానం సమీపంలోని కృష్ణుని గుడి వద్ద నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షుడు మట్టే శ్రీనివాసరావు, శ్రీరామ్ ప్రకాష్, గ్రంధి గోపాల్, వేముల రామకృష్ణ, అద్దేపల్లి చినబాబు, బాదం బాబు, దేవత రాజేష్ కుమార్, పాలకుర్తి మణికాంత్, గల్లా కృష్ణ, బొండాడ పెరుమాళ్లు, సత్రం మేనేజర్ గ్రంధి నాగేశ్వరరావు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

క్వాంటం కంప్యూటింగ్‌పై శిక్షణ

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలోని ఆదిత్య లెర్నింగ్ అకాడమీ, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఫండమెంటల్స్ ఆఫ్ క్వాంటమ్ కంప్యూటింగ్' అంశంపై ఆన్‌లైన్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం విజయవంతంగా ప్రారంభమైనట్టు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఫండమెంటల్స్ సిద్ధాంతాలు, క్యూబిట్స్, క్వాంటమ్ గేట్స్, శోర్, క్వాంటమ్ లాజికల్ ఆపరేషన్లు వంటి ప్రధాన కాన్సెప్ట్‌ను వివరిస్తూ, డ్యాయ్చ్ అల్గోరిథం, గ్రోవర్ సెర్చ్ అల్గోరిథంతో ప్రాక్టికల్ డెమోను అందించడానికి ప్రత్యేకమైన శిక్షణ ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు క్వాంటమ్ కంప్యూటింగ్‌లో తాజా పరిణామాలను అర్థం చేసుకోవచ్చని తెలిపారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ.రమేష్, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, ఆదిత్య లెర్నింగ్ అకాడమీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఐ.వీరాంజనేయులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆదిత్యలో అప్లికేటర్ శిక్షణ

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, అల్ట్రా టెక్ సిమెంట్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ భాగస్వామ్యంలో 'ఒక రోజు అప్లికేటర్ శిక్షణ కార్యక్రమం' నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జి.సురేష్ కుమార్, హేమంత్ ఎన్.కృష్ణారెడ్డి, ఎం.ఇంద్రకిరణ్ డాక్టర్ ఎ.రమేష్, డాక్టర్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

గొల్లప్రోలులో ఎడతెరపి లేని వాన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణం, మండలంలోని గ్రామాల్లో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో పల్లపు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచింది. జగనన్న కాలనీ ప్రాంతాల్లో రోడ్లు లేక నీటితో బురదమయంగా మారాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో డ్రైన్లు పొంగిపొర్లాయి. ఉదయకాలం నుంచి కురిసిన వర్షం వ్యవసాయ పనులకు ఉపయోగపడుతుందని రైతులు మాత్రం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నేరాలు ఘోరాలు

పాముకాటుతో వివాహిత మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పాము కాటుకు గురై వివాహిత మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికుల సమాచారం మేరకు నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం గ్రామానికి చెందిన యనమదల ప్రవల్లిక (27) గురువారం ఉదయం ఇంటి నుండి గ్రామ ప్రధాన రహదారిపై వాకింగ్‌కు వెళ్లింది. ఆ సమయంలో రోడ్డుపై పాము కాటుకు గురైంది. స్థానికులు గుర్తించి హుటాహుటిన స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలికి భర్త శివ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జ్వాలా సాగర్ తెలిపారు.

మున్సిపాలిటీలో నగదు స్వాహా
క్లర్క్ సునీత, భర్త విశ్వనాథ్ అరెస్టు

ప్రజాశక్తి-తుని

తుని మున్సిపాలిటీలో క్లర్క్ మంగ సునీత సుమారు రూ.26 లక్షల నిధులు స్వాహా చేసినట్టు మున్సిపాలిటీ కమిషనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పట్టణ సిఐ ఎం.గీతా రామకృష్ణ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం 2024 డిసెంబర్ నుంచి 10.6.2025 వరకు వివిధ పన్నుల రూపంలో మున్సిపాలిటీకి వచ్చిన ఆదాయాన్ని తన సొంత ఖర్చులకు వాడుకోవడం తోపాటు తన భర్త విశ్వనాథ్ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి నిధులు మళ్లించినట్లు విచారణలో తేలిందన్నారు. సునీత ఆమె భర్త విశ్వనాథ్‌ను అరెస్టు చేసినట్టు తెలిపారు. నిధుల స్వాహాలో సహచర ఉద్యోగులు ప్రమేయంపై విచారణ చేస్తున్నామని తెలిపారు.

పురుగు మందు తాగిన వృద్ధ దంపతుల మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట

పురుగుల మందు తాగిన వృద్ధ దంపతులు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. గత మంగళవారం మండలంలోని సీతానగరం వద్ద తొండంగి మండలం ఎవి.నగరం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు పురుగు మందు తాగారు. వారిని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆసుపత్రికి తరలించారు. జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి వృద్ధురాలు మంగతాయారు (70) మృతి చెందగా, గురువారం వృద్ధుడు సత్యనారాయణ (77) మృతి చెందినట్లు ఎస్ఐ రఘునాథరావు తెలిపారు.

వ్యభిచార నిర్వాహకుల బైండోవర్

ప్రజాశక్తి - జగ్గంపేట, తాళ్లరేవు

ముగ్గురు వ్యభిచార నిర్వాహకులపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు సిఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపారు. హైవే పక్కన ఉన్న వ్యభిచార కేంద్రాలను సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు పరిశీలించారు. టీ టైమ్ పేరుతో కొన్ని దుకాణాల్లో వ్యభిచారాలు జరుగుతుండటంతో వారిని స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు.

తాళ్లరేవు జాతీయ రహదారి లచ్చిపాలెం సమీపంలో హిజ్రాల స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఇద్దరు హిజ్రాలను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసి బైండ్ ఓవర్ చేసినట్లు కోరంగి ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తప్పిపోయిన బాలికల అప్పగింత

ప్రజాశక్తి - జగ్గంపేట

తప్పిపోయిన ఇద్దరు బాలికలను పోలీసులు గురువారం బంధువులకు అప్పగించారు. ఎస్ఐ రఘునాథరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 15 రోజుల క్రితం మండలంలోని మల్లిసాల గ్రామానికి చెందిన బాలిక తప్పిపోవడంతో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఆమెను భీమవరంలో గుర్తించి తీసుకొచ్చి ఆమె తల్లికి అప్పగించామన్నారు. జగ్గంపేటకు చెందిన ఒక బాలిక మూడు రోజుల నుంచి కనిపించకపోవడంతో ప్రత్యేక బందాలతో వెతికి తీసుకువచ్చి ఆమె బంధువులకు అప్పగించినట్టు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహాల స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరంలోని మార్కండేయ ఘాట్ వద్ద గుర్తు తెలియని రెండు మృతదేహాలను స్థానికులు గురువారం గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఒకటో పట్టణ పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాలను వెలికి తీయించారు. ఒక వృద్ధుడు, వృద్ధురాలి మృతదేహాలను జిజిహెచ్ మార్చురీకి తరలించారు. వీరి వివరాలు తెలియరాలేదన్నారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే 9440796574 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

స్పా సెంటర్లలో తనిఖీలు

ప్రజాశక్తి-కాకినాడ

ఎస్‌పి జి.బిందు మాధవ్ ఆదేశాలతో కాకినాడ నగరంలో గురువారం సెలూన్లు, స్పా కేంద్రాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. కాకినాడ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ మనీష్ దేవరాజ్ ఆధ్వర్యంలో కాకినాడ ఒన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్, పోర్టు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని సెలూన్, స్పా కేంద్రాలపై ఏకకాలంలో దాడులు నిర్వహిస్తున్నారు. సెలూన్, స్పా కేంద్రాలలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు చెక్ పెట్టే విధంగా ముందస్తు చర్యలు తీసుకుంటునట్టు తెలిపారు.

డెంగీ, మలేరియా నివారణపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

రాష్ట్రీయ బాలల స్వస్థత కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సునీత మెర్సీ ఆధ్వర్యంలో మండలంలోని వన్నెపూడి హైస్కూల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, డెంగీ, మలేరియా వ్యాధుల నియంత్రణ వ్యక్తిగత శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొడవలి గ్రామంలో ఆశాలకు మలేరియా డయాగ్నొస్టిక్ కిడ్స్ పంపిణీ చేసి టెస్ట్ చేసే ప్రక్రియ తెలియజేసి సీజనల్ వ్యాధులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు అహ్మద్ బాషా, రజిమ్ భీమ్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ సంస్మరణ సభకు పర్మిషన్ ఇవ్వాలి

-ఎస్‌పిపై హైకోర్టులో కోర్టు ధిక్కారణ కేసు వేస్తా
-విలేకర్ల సమావేశంలో మాజీ ఎంపి హర్షకుమార్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మీడియాతో మాట్లాడుతున్న హర్షకుమార్

పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభకు ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ డిమాండ్ చేశారు. దీనిపై తాత్సారం చేసినంత మాత్రాన వదిలిపెట్టే ప్రసక్తి లేదని, అనుమతి ఇచ్చేవరకు ప్రజల్ని జాగృతం చేస్తూనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. రాజీవ్ గాంధీ కళాశాల సమావేశ మందిరంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి కేసు పూర్తిగా తేలేవరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. కోర్టు చెప్పినా పర్మిషన్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఎస్‌పిపై హైకోర్టులో కోర్టు ధిక్కారణ కేసు వేస్తానని ఆయన హెచ్చరించారు. ఎస్‌పిపై కోర్టు తప్పక చర్యలు తీసుకుంటుందన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభకు అనుమతి ఇవ్వాలని తాను ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయగా కోర్టు రూ.5 లక్షలు కట్టాలని సూచించడంతో ప్రజలను రూ.10 వంతున ట్రస్టుకు ఇవ్వాలని కోరానని తెలిపారు. దానికి స్పందనగా దేశ విదేశాల నుంచి వివిధ కులాలు, మతాల వారి నుంచి రూ.7,89,543 అందిందన్నారు. విరాళం ఇచ్చిన వారిలో హిందువులు, ముస్లిములు కూడా ఉన్నారని హర్షకుమార్ చెప్పారు. ఈ నగదు పంపించడంలో 78,944 మంది భాగస్వాములయ్యారని ఆయన వివరించారు. రూ.10, రూ.20 నుంచి రూ.30 వేల వరకు అందించారన్నారు. వారందరికీ హర్షకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. రూ.5 లక్షలు కోర్టుకు కట్టి మిగతా మొత్తాన్ని లాయర్ల ఫీజు, ఇతర ఖర్చులకు వినియోగిస్తామని ఆయన చెప్పారు. ప్రజా ప్రయోజన వ్యాజ్యానికి ఇలా ఎప్పుడూ కట్టలేదన్నారు. కెఎ.పాల్‌ను కోర్టు అలా కట్టమని చెప్పిందని, అందుకే ఈ కేసులో కూడా కోరు ఆ విధంగా ఆదేశించి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. సంస్మరణ సభ అనుమతికి రకరకాల కారణాలు చూపిస్తూ తిరస్కరిస్తున్నారన్నారు. ప్రవీణ్‌ది హత్య అని నమ్మిన వారు భారీగా సభకు వస్తారని భయపడుతూ పర్మిషన్ ఇవ్వడం లేదన్నారు. కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా ఎస్‌పి ప్రవర్తిస్తున్నారని ఆయన విమర్శించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాలని హత్యచేసి ప్రమాదమని నమ్మించడానికి పోలీసులు కుట్రపన్ని రకరకాల కారణాలు చూపిస్తున్నారన్నారు. మద్యం సేవించాడని నకిలీ ప్రవీణ్ పగడాలను చూపించి ప్రభుత్వం అభాసు పాలవుతోందన్నారు. పాస్టర్ మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఇటీవల తప్పుగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి అనంతరం ఇతర పాస్టర్లను మంచి చేసుకోడానికే ప్రభుత్వం హడావుడిగా పాస్టర్లకు 7 నెలల గౌరవ వేతనం ఇచ్చిందని విమర్శించారు.

ప్రతిభను వెలికితీసేందుకు టాలెంట్ టెస్టులు

ప్రజాశక్తి - గోపాలపురం

విజేతలకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎంఎల్ఎ మద్దిపాటి

విద్యార్థుల్లో ప్రతిభను, సృజనాత్మక సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు టాలెంట్ టెస్టులు ఎంతగానో దోహదపడతాయని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. బుధవారం మండలంలోని సగ్గొండ గ్రామపంచాయతీ గోపవరంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలకు చెందిన విద్యార్థులకు యండపల్లి రామామణి-వెంకటరత్నం మెమోరియల్ టాలెంట్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలో విజేతలకు ఎంఎల్ఎ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది బాలల హక్కు అని పిల్లలు క్రమశిక్షణ కలిగిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్య ద్వారా ప్రతి కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. టాలెంట్ టెస్టులతో విద్యార్థులకు ప్రతిభ మెరుగుపడుతుందని అన్నారు. అలాగే విద్యార్థులకు ప్రోత్సాహం నింపేందుకు యండపల్లి వరలక్ష్మి పేరున హైదరాబాదుకు చెందిన యునైటెడ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ సౌజన్యంతో బుల్లిరాజు రూ.5 వేలు అందించారు. టాలెంట్ నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సర్పంచ్ యండపల్లి శేఖర్‌బాబు, కవిత దంపతులను నాయకులు, గ్రామ పెద్దలు అభినందించారు.

భయపెడుతున్న వానరాలు

ప్రజాశక్తి - చాగల్లు

ఇంటిపైకి చేరిన వానరాలు

చాగల్లు గ్రామంలో కోతులు బెడదతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గ్రామంలో కోతులు సంచరిస్తూ వీధుల్లో వెళ్లే వారిపై దాడులు చేస్తున్నాయి. కోతులు బెడదను నివారించాలని మండల కో-ఆప్షన్ సభ్యులు సర్దార్ పాషా పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కోతులు నివారించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రోటరీ ఆధ్వర్యంలో పరుపుల అందజేత

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

హోంకు పరుపులు అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

రోటరీ క్లబ్ నిడదవోలు మిడ్ టౌన్ అధ్యక్షులు గుబ్బల.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఇంజే.శేఖర్ సౌజన్యంతో రోటరీ డిస్ట్రిక్ట్-3020 నిడదవోలు సెయింట్ మార్టిన్స్ బోర్డింగ్ హోంకు 30 పరుపులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ ఆనందం మురళీకృష్ణ, క్లబ్ సలహాదారు ఇంజే.శేఖర్, క్లబ్ ట్రైనర్ పెచ్చెట్టి.ఫణిసింహ, సెయింట్ మార్టిన్స్ బోర్డింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్ కళాశాల హాస్టల్ పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

హాస్టల్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ శ్రీరమణి

పెద్దాపురం సుధా కాలనీలో ఉన్న బిసి కళాశాల బాలికల హాస్టల్ మార్పు కోసం గురువారం ఆర్‌డిఒ శ్రీరమణి ఆధ్వర్యంలో అధికారులు స్థానిక మహారాణి కళాశాల హాస్టల్‌ను పరిశీలించారు. ఇటీవల సుధా కాలనీలోని బాలికల హాస్టల్‌లో విద్యార్థులు అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నట్టు అధికారులు గుర్తించినందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ హాస్టల్‌ను మరోచోటుకు మార్చేందుకు పరిశీలించారు. బాలికలకు సదుపాయాల కల్పనకు హాస్టల్ అనుకూలతను పరిశీలించారు. ఈ హాస్టల్ మార్పుతో పాటు హాస్టల్‌కు అవసరమైన సదుపాయాలు, ఏర్పాట్లపై వారు చర్చించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని ఆర్‌డిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి.శ్రీలలిత, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, ఎంఆర్.కళాశాల కరస్పాండెంట్ జాస్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సిఐ శ్రీనివాస్ తన సిబ్బందితో యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, పోక్సో యాక్ట్, యాంటీ ర్యాగింగ్ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాలయాలలో ఎవరూ ర్యాగింగ్‌కు పాల్పడకూడదన్నారు. వివిధ ప్రమాదాల బారిన పడకుండా పలు జాగ్రత్తలు సూచనలు ఇచ్చారు. పలు చట్టాలను వివరించారు. విద్యార్థులందరూ తమ చదువుల్లో ఉన్నతంగా రానిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎస్ఐ మణికుమార్, సిబ్బంది గురుకుల పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మరిడమ్మ యాత్రికులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన యాత్రికులకు గురువారం ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వితరణ జరిపారు. మరిడమ్మ దేవస్థానం సమీపంలోని కృష్ణుని గుడి వద్ద నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షుడు మట్టే శ్రీనివాసరావు, శ్రీరామ్ ప్రకాష్, గ్రంధి గోపాల్, వేముల రామకృష్ణ, అద్దేపల్లి చినబాబు, బాదం బాబు, దేవత రాజేష్ కుమార్, పాలకుర్తి మణికాంత్, గల్లా కృష్ణ, బొండాడ పెరుమాళ్లు, సత్రం మేనేజర్ గ్రంధి నాగేశ్వరరావు, సోమరాజు పాల్గొన్నారు.

అధికారులకు వినతిపత్రం అందిస్తున్న వినియోగదారులు

విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - కడియం

స్థానిక విద్యుత్ శాఖ సెక్షన్ కార్యాలయంలో గురువారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పరిష్కార వేదికలో 17 ఫిర్యాదులు అందాయని, అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని ఎపిఇపిడిసిఎల్ ఇఇ జెపిబి.నటరాజన్ తెలిపారు. ఈకార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ ఛైర్మన్ డాక్టర్ బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు ఎస్.రాజబాబు, ఆర్థిక సభ్యులు ఎస్.సుబ్బారావు, స్వతంత్ర సభ్యులు ఎన్.మురళీకృష్ణ, డిఇఇ పి.సన్యాసిరావు, టెక్నికల్ ఇఇ ఎన్.రవికుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ వి.శ్రీనివాసరావు, వినియోగదారులు పాల్గొన్నారు.

కాటన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - కడియం, తాళ్లపూడి

కాటన్ చిత్రపటానికి నివాళర్పిస్తున్నచిన్నారులు

మండలంలోని దుళ్లలో ఉత్తమ రైతు సత్తి భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. కాటన్ దొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కందరెడ్డి మాట్లాడుతూ లక్షలాది ఎకరాలకు సాగునీరు అందేలా ధవళేశ్వరం వద్ద ఆన కట్ట నిర్మించిన మహానుభావుడు కాటన్ దొర అని కొనియాడారు. కాటన్ చొరవతో గోదావరి జిల్లాలు సస్యశ్యామలంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రపు కొండయ్య, రైతు నాయకులు ముమ్మిడి దేవీనాగేశ్వరరావు, గోపిప్రసాద్, దూడల సత్తిబాబు, మాడా సత్యనారాయణ, బీరక రాజు పాల్గొన్నారు. అలాగే తాళ్లపూడి మండలంలోని పైడిమెట్ట ఎంపి బేసిక్ ప్రాథమిక పాఠశాలలో కాటన్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాటన్ చిత్రపటానికి పాఠశాల హెచ్ఎం దున్నా దుర్గారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అభివృద్ధిపై ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి - బిక్కవోలు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అనపర్తి నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 15వ ఆర్థిక సంఘం నిధులతో నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఏప గ్రామాల్లో ఏప పనులు చేపట్టాలనే దానిపై నివేదికలను రూపొందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో నాలుగు మండలాలకు చెందిన ఎంపిడిఒలు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - నిడదవోలు, కొవ్వూరు

పట్టణంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్.నారాయణఅప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి నిడదవోలు టౌన్ 1 వార్షిక మరమ్మతులు, ట్రీ కటింగ్ చేయు నిమిత్తం ఫీడర్ పరిధిలో రామ్ నగర్, గణేష్ చౌక్, ఓవర్ బ్రిడ్జి డౌన్, పోలీస్ స్టేషన్, గాంధీ బొమ్మ సెంటర్, రైల్వే గేట్, బేసివిరెడ్డి పేట, అన్నపూర్ణ నగర్ ఏరియాలో గృహ, వాణిజ్య, వినియోగదారులకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే 33/11కెవి సబ్‌స్టేషన్‌లో హెచ్‌వి2 బ్రేకర్ మార్పు, 11కెవి నిడదవోలు టౌన్ -1, 2, 3, 11 కెవి నందిన ఫీడర్, 11కెవి బ్రాహ్మణగూడెం, 11కెవి దారవారం, 11కెవి ఎస్‌విఆర్ లిఫ్ట్ ఫీడర్ మరమ్మతులు నిమిత్తం దేవి నగర్, ఎఫ్‌సిఐ గోదాము, ఎస్‌విఆర్‌కె బాలురు డిగ్రీ కాలేజీ, బాలాజీ నగర్, శాంతినగర్, టాక్కిరిబాబా పేట, సంజీవయ్య నగర్, శశి స్కూల్ రోడ్డు, ఎస్‌టి కాలనీ, బ్రాహ్మణగూడెం గ్రామం, దారవారం గ్రామాల్లో విద్యుత్ సరఫరా శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వ్యవసాయ వినియోగదారులకు త్రీఫేస్ కరెంటు ఉదయం 5 గంటలు నుంచి 7 గంటల వరకు, 10 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్‌ను సరఫరా చేస్తామన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే కొవ్వూరు మండలంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ నారాయణ అప్పారావు తెలిపారు. 33/11 కెవి అరికిరేవుల, కుమారదేవం సబ్ స్టేషన్ల పరిధిలో వార్షిక మరమ్మతులు నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ అరికిరేవుల, కుమార దేవం, చిడిపి, పెనకనమెట్ట, దొమ్మేరు, కాపవరం గ్రామాలకు విద్యుత్ నిలిపివేస్తామన్నారు. అగ్రికల్చర్ ఫీడర్స్‌కు ఉదయం 4 గంటల నుంచి 9 గంటలు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు అందిస్తామన్నారు. అలాగే 33/11 కెవి సబ్ స్టేషన్ కొవ్వూరు, మహపుష్కారం పరిధిలో అన్నీ 11 కెవి ఫీడర్స్ వార్షిక తనిఖీ నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైల్వేస్టేషన్, బస్టాండ్, శ్రీనివాసపురం, గోదావరి బండ్, అవంతి, జూనియర్ కాలేజీ, రౌంద్రామాలయం, ఎస్‌బిఐలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కొవ్వూరు టౌన్‌లో పూర్తిగా కరెంటు సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు. అగ్రికల్చర్ వినియోగదారులకు విద్యుత్ సప్లయి ఉదయం 4 గంటల నుంచి 9 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందిస్తామన్నారు.

ఆదిత్యలో క్వాంటం కంప్యూటింగ్‌పై శిక్షణ

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలోని ఆదిత్య లెర్నింగ్ అకాడమీ, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఫండమెంటల్స్ ఆఫ్ క్వాంటమ్ కంప్యూటింగ్' అంశంపై ఆన్‌లైన్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం విజయవంతంగా ప్రారంభమైనట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఫండమెంటల్స్ సిద్ధాంతాలు, క్యూబిట్స్, క్వాంటమ్ గేట్స్, శోర్, క్వాంటమ్ లాజికల్ ఆపరేషన్లు వంటి ప్రధాన కాన్సెప్ట్‌ను వివరిస్తూ, డ్యాయ్చ్ అల్గోరిథం, గ్రోవర్ సెర్చ్ అల్గోరిథంతో ప్రాక్టికల్ డెమోను అందించడానికి ప్రత్యేకమైన శిక్షణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. దీన్ని విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు అర్థం చేసుకోవచ్చన్నారు.

మదుగులమ్మ జాతర ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట గ్రామ దేవత మదుగులమ్మ అమ్మవారి జాతర ఉత్సవాన్ని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప బుధవారం ప్రారంభించారు. ఆలయ అభివృద్ధి కమిటీ, భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జాతరలో ఎంఎల్ఎ చినరాజప్ప ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారికి తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద జాతర ఉత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతరలో ఏర్పాటు చేసిన శక్తి వేషాలు, కోయ డాన్స్, తీన్మార్ వివిధ నత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, పైణి శ్రీనివాస్, వల్లూరి దొరబాబు, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

వేగంగా సేవలందించాలి

ప్రజాశక్తి-పెద్దాపురం

ప్రతి గ్రామంలో విఆర్‌ఒలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విఆర్‌ఒలతో నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. వాటర్ టాక్స్ పూర్తిస్థాయిలో వసూలు చేయాలన్నారు. ఇళ్ల స్థలాల దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించాలన్నారు. కౌలు రైతులను గుర్తించి వారికి కౌలు గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. డిటి కాంతారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాయి ప్రసాద్

తాగునీటి ఎద్దడి ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం 27వ వార్డు పరిధిలో తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు ఆ ప్రాంతాలను పరిశీలించారు. పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరా జరిగేలా పైపులైను ఏర్పాటుకు ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం స్థానిక గుర్రాల సెంటర్ నుండి మున్సిపల్ సెంటర్ మీదుగా రహదారి మధ్యలో ఉన్న వెలగని వీధిలైట్లు గుర్తించి వాటిని రిపేర్లు చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పివి.సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు త్సలికి సత్య భాస్కరరావు, ఆరేళ్ల వీరరాఘవ, కో ఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

PASSPORT MISSING

I, Ainaparthi Vikram, S/o. Chinnayya, Hindu, Male, Aged 37 Yrs, R/o. D.No. 2-124, Kothapalli Agraharam, Peravali Mandal, East Godavari District, A.P., I lost my **Passport No.N1721951** on **15-07-2025** While I was traveling from my home to Peravali Centre while taking Xerox copies, If anyone found please inform to above address.

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామం, వైద్యనగర్-3, రోడ్ నెం.1, డో.నెం.5-27/ఎ కాపురస్తులు మలిరెడ్డి వెంకటేశ్వరరావు గారి భార్య **మలిరెడ్డి గంగాభవాని** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క ఆస్తి తాలూకు ది.31-03-2001 తేదీన నా తండ్రి చోడిశెట్టి జోగారావు గారు వ్రాసి యిచ్చిన దానపట్టా దస్తావేజు నెం.**893/2001** (SRO సామర్లకోట)ను జిరాక్స్ నిమిత్తం ది.02-07-2025వ తేదీన మా ఇంటి నుండి సర్పవరం సెంటర్‌లో గల జిరాక్స్ షాపునకు నా యొక్క ఒరిజినల్ దస్తావేజును తీసుకొని వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరకలేదు. కావున పైన తెల్పిన ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది అడ్రసునకు గాని తెలియజేయగలరు.

మలిరెడ్డి గంగాభవాని
W/o. వెంకటేశ్వరరావు, డో.నెం.5-27/ఎ, రోడ్ నెం.1 వైద్యనగర్-3, వాకలపూడి గ్రామం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, సెల్: 9849320969

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 17 of 2024 in ARBITRATION CASE No.364 of 2011
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) కాకినాడ బ్రాంచ్ తరపున రికవరీ ఇన్-ఛార్జ్ మరియు కమ్ స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ కొండా రాజేష్, తండ్రి: మైకెల్, వయస్సు: 38 సం॥లు, కాకినాడ, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...డి. హెచ్. ఆర్
మరియు
1. **మందపాటి సూర్యనారాయణ రాజు,** తండ్రి: అచ్యుత రామరాజు, వయస్సు: 42 సం॥రం॥లు, వ్యాపారం, డోర్ నెం.9-58/3, ఇంద్రపాలెం, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా-533 001, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్
2. **కోసూరి రాణి,** భర్త: శ్రీను, వయస్సు: 38 సం॥రం॥లు, వ్యాపారం, డోర్.నెం.30-6-5/A, సూర్యనారాయణపురం, కాకినాడ, కాకినాడ జిల్లా-533001 కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ **...జె.డి.ఆర్స్**

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 1వ జె.డి.ఆర్/ ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 22 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 1వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. ది. **29-07-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవ్ అజేయ్‌కుమార్, కడలి దుర్గార్జున్, అడ్వకేట్స్,
కాకినాడ — మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్,
ది.15-07-2025 — కాకినాడ. సెల్: 94944 85234

పాసుపోర్టు పడిపోయినది

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, అంకంపాలెం గ్రామానికి చెందిన పల్లేటి ప్రసన్న కుమారి, తండ్రి: సుబ్బారావు అను నేను ది. 04-02-2025 సం॥రం తేదీన నా పాసుపోర్టును నెం. **M 5646026** తీసుకుని రావులపాలెం ఆటోలో వెళ్లి జిరాక్సు తీయించుకుని తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో నా పాసుపోర్ట్ ఒరిజినల్ మార్గం మధ్యలో పడిపోయినది. నా పాసుపోర్టు కొరకు చుట్టుప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల కింది అడ్రస్కు ఇవ్వగలరు.

చిరునామా:
పల్లేటి ప్రసన్న కుమారి
తండ్రి: సుబ్బారావు, అంకంపాలెం గ్రామం
ఆత్రేయపురం మండలం
సెల్: 83282 46076

ప్రకటన
మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. No. 692/2025
O.S. No. 126/2014
మధ్య:
1. లంక కొండమ్మ (died)
2. వరిగేటి కృపావతి
3. లంక వెంకటేశ్వరరావు -వాది
మరియు
కొమానపల్లి సత్యనారాయణ, S/o, లేటు సత్తియ్య, వయస్సు 40 సం॥లు, వేటలపాలెం, కాట్రేనికోన మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
-9వ ప్రతివాది

ఈ దావాలోని షెడ్యూలు ఆస్తి భాగ పంపిణీ కొరకు నా తల్లిగారు లంక కొండమ్మ పై కోర్టులో దావా దాఖలు చేసినది. నా తల్లి మరణానంతరం 2వ వాదిగా ఈ దావాలో చేరి నాటినుండి 9వ ప్రతివాదికి సమన్లు అందించు నిమిత్తం అనేకసార్లు ప్రయత్నములు జరిగినను కోర్టు వారు పంపిన సమన్లు 9వ ప్రతివాది తీసుకోకుండా కాలయాపన చేయుట వలన 9వ ప్రతివాది ఆక్షేపణ నిమిత్తం **ది. 29-7-2025వ తేదీకి వాయిదా వేసినారు.** గాన, ఆక్షేపణలున్న ఎడల పై వాయిదా రోజు పై కోర్టులో **ఉదయం 10.30 గం॥లకు** స్వయముగా గాని, అడ్వకేటు వారి ద్వారా గాని హాజరు కావలెను. అలా హాజరు కాని ఎడల వాయిదా రోజు కోర్టు వారు ఎక్సుపార్టీగా తీర్మానించెదరని తెలియజేయడమైనది.

సంసాని శ్రీనివాసరావు
వాది తరుపు అడ్వకేటు
అమలాపురం — అమలాపురం
ది.23-7-2025 — సెల్:8121316117

NOTICE
In the Court of the Senior Civil Judge, Ramachandrapuram
E.A. No. 575/2024 &
E.A. No. 574/2024
in **E.P. No 44/2002**
in **O.S. No. 9/1991**

Between:
Chinta Surreddy (died) and another ***...Dhrs***
AND
Palla Venkateswarlu (died) and Others ***...JDrs***
To:
5: Kokkirimetla Bharathi, D/o. late Palla Venkateswarlu, W/o. Sathi Raju @ Chanti, age 32 yrs, Business, Kammavari Savaram, Ramachandrapuram, Ramachandrapuram JCJC limits.

Please take notice that the above named Dhrs/ petitioners have filed the above EP and EA for reliefs mentioned therein., against you and that the said EP and EA stands posted to **04-08-2025** for your appearance. On that you have to appear in person or through an Advocate **at 10.30 AM** before the Court referred above. Otherwise the above case will be decided exparte.

(By Order of the Court)
TANTRAVAHI SUBBA RAO
R.V.G.SUBBA RAO (MANI BABU)
Advocates for Plaintiff
Dt: 24-07-2025 — Ramachandrapuram
E.G.Dist. — Cell: 9948019388

PUBLICATION
In the Court of the Hon'ble IInd Addl. Dist Court, Amalapuram
I.A. No. 1352 of 2024
O.S. No. 35 of 2024

Between:
Saladi Ramakrishna, S/o. Swaminaidu, D.No. 16-181/1, Swaminaidu Nagar, Kothapeta Village and Mandal.
...Petitioners/ Plaintiffs
Vs
Nimmagadda Srinivasa Rao, S/o. Sree Venkateswarlu, D.No. 1-10-1A/2, Prakash Street, Sriram Nagar, Kakinada, Kakinada Urban Mandal.
...Respondent/ Defendant

The above named Petitioner/ Plaintiff has instituted the above I.A. No.1352 of 2024 seeking attachment of property and O.S. No. 35 of 2024 for recovery of the suit amount against you, and the same stands posted **to 19-09-2025 at 10.30 AM** for your appearance. You are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

//By the Orders of the Hon'ble Court//
M.ADINARAYANA RAO
Amalapuram — Advocate, Amalapuram
Dt.20-07-2025 — Cell: 9848059496